# సర్వశిక్ష అభియాన్ – ఆంధ్రప్రదేశ్

సంగ్రహణాత్మక మదింపు – II

**TIME : 2.30Hrs.**
**MARKS : 100**

VI CLASS
SOCIAL STUDIES

**NAME OF THE STUDENT :**
**ROLL No:**

| విద్యా ప్రమాణాలు | విషయావగాహన | పాఠ్యాంశాన్నిచదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1-23 | 24 | 25,26 | 27 | 28,29 | 30 | 30 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 10 | 100 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడ్ | | | | | | | |

**I.విషయావగాహన** **40 మార్కులు**

**అ) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండిటికి జవాబులు వ్రాయండి** **2x10=20 మార్కులు**

1. పెనమకూరు గ్రామంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయి ?
2. సలకం చెరువు, వ్యవసాయ పద్ధతులలో ప్రధానంగా వచ్చిన మార్పులు ఏమిటి ?
3. 'గణ' అంటే ఏమిటి ? రాజులు పాలించిన రాజ్యాలకు వాటికి గల తేడాలు ఏమిటి ?
4. 'అసమానతలు' అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు ? ఉదాహరణలతో వివరించండి ?

**ఆ) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** **2x5=10 మార్కులు**

5. నేటి ప్రజలు ఏయే పనులకు రాళ్ళను ఉపయోగిస్తున్నారు ?
6. మైదానాలలోని గొట్టపు బావులను, పీఠభూములలోని గొట్టపు బావులతో పోల్చండి ?
7. కొండ రెడ్లు ఏ ఏ విధాలుగా అడవుల మీద ఆధారపడతారు ?
8. మీకు పట్టణాలలో, గ్రామాలలో బాగా ఇష్టమైనవి ఏవి ?

**ఇ) క్రింది అన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి** **5x1=5 మార్కులు**

9. ఆదిమానవులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్ళేటప్పుడు తమతో ఏ వస్తువులను తీసుకువెళ్ళేవారు ?
10. సలకం చెరువు గ్రామంలో లభ్యమయ్యే నీటి వనరులు ఏవి ?
11. వెంకటాపురం గ్రామంలో కూలీలు ఏ రకమైన పనులు చేస్తున్నారు ?
12. గిరిజనులలో కనిపించే ప్రధానమైన వృత్తులను గురించి వ్రాయండి ?
13. మీరు చదువుతున్న పాఠశాలను ఎవరు నిర్వహిస్తున్నారు ?

**ఈ) కింది వానిలో సరైన జవాబును బ్రాకెట్లలో సూచించండి** **10x1/2=5 మార్కులు**

**14. గడ్డ కట్టిన మహాసముద్రం** ( )
ఎ) ఆర్కిటిక్ మహాసముద్రం బి) అట్లాంటిక్ మహాసముద్రం సి) ఉత్తర సముద్రం డి) హిందూ మహాసముద్రం

**15. కృష్ణా, గోదావరి నదులు ఇక్కడ పుట్టాయి.** ( )
ఎ) తూర్పుకనుమలు బి) పశ్చిమ కనుమలు సి)బంగాళాఖాతం డి) హిమాలయాలు

**16.పెనమకూరు రైతులు వరిపంటకు బదులు దీనిని పండిస్తున్నారు** ( )
ఎ) పసుపు బి) అరటి సి) చెరుకు డి) జీలుగ

**17. శబరి , సీలేరు అనేవి _____ నది యొక్క ఉపనదులు** ( )
ఎ) కృష్ణ బి) గోదావరి సి) పెన్నా డి) తుంగభద్ర

**18.ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన ఆహార పంట** ( )
ఎ) గోధుమ బి) వరి సి)వేరుసెనగ డి) జొన్న

**19.సంత సాధారణంగా ఏవిధంగా జరుగుతుంది?** ( )
ఎ) ప్రతిరోజూ బి) వారానికి ఒకసారి సి)నెలకు ఒకసారి డి)సంవత్సరానికి ఒకసారి

**20.కనీస మద్దతు ధరను నిర్ణయించునది** ( )
ఎ) రైతులు బి) ప్రభుత్వం సి)టోకు వర్తకులు డి) వినియోగదారులు

**21.గోండుల ఆచార వ్యవహారాలలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నది** ( )
ఎ) అరుంధతి రాయ్ బి) మేధా పాట్కర్ సి) హైమన్ డార్ఫ్ డి) మేరి క్యూరీ

**22.కళింగ అనేది ఏ రాష్ట్రం యొక్క పాత పేరు?** ( )
ఎ) కర్ణాటక బి) ఒడిస్సా సి) బెంగాల్ డి) కేరళ

**23.'ప్రజల యొక్క ,ప్రజల చేత,ప్రజల కొరకు నడిచే ప్రభుత్వం' అని ఎవరు ప్రజాస్వామ్యాన్ని నిర్వచించారు?** ( )
ఎ) అబ్రహం లింకన్ బి) అరిస్టాటిల్ సి) ప్లేటో డి)రూసో

**II. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం** **10 మార్కులు**

**24. ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి** **1x10=10 మార్కులు**

"విత్తనాలు, ఎరువులు కొనటానికి మా ఊరులోని బ్రోకర్ ద్వారా అప్పు తీసుకున్నాను. తిరిగి ఆ అప్పు చెల్లించడానికి వేరుసెనగ పంటను మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ఆయనకు అమ్మాలి.సాధారణంగా మార్కెట్ ధర ఎక్కువగా ఉంటుంది". "బ్యాంకులు మాకు అప్పు ఇవ్వటానికి ఇష్టపడవు. ముఖ్యంగా మాకు అవసరమైనపుడు డబ్బులు ఇవ్వవు.చాలా సమయాలలో మేం మధ్యవర్తుల మీద, వడ్డీ వ్యాపారస్తుల మీద ఆధారపడతాం" అని రవి చెప్పాడు.

వడ్డీ వ్యాపారస్తులు,బ్యాంకులు రైతులకు రుణాలు ఎలా ఇస్తాయి ? వడ్డీ వ్యాపారస్తుల దగ్గరనుంచి ఋణం పొందడం లాభదాయకం అని మీరు భావిస్తున్నారా? ఇతర సదుపాయాలు ఏమి ఉన్నాయని మీరు భావిస్తారు ?

(లేదా)

ఉత్పత్తి దారులే నేరుగా తమ వస్తువులను అమ్మే మార్కెట్లు చాలా తక్కువ. రైతు బజార్లు ఇలాంటి మార్కెట్లే.

రైతు బజారులో ఎవరు లబ్ది దారులు ? ఎందువల్ల? రైతు బజారులో మేరు ఎపుడైనా సమస్యలు ఎదుర్కొన్నారా ?.

**III.సమాచార నైపుణ్యాలు** **15 మార్కులు**

25. శాతవాహనుల కాలం నాటి శిలాశాసనంగా భావిస్తున్న దీనిని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి . 5x1=5 మార్కులు

శాతవాహనుల రాజు శ్రీ పులుమావి 8 వ సంవత్సరం పాలనలో అతడి మహా సేనాపతి స్కంద నాగ జనపదం లోని శాతవాహన జిల్లాలో, కుమార దత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామం లో కాంత తెగకి చెందిన సమ్హ అనే గహపతి ఈ చెరువు ను తవ్వించారు.

1. వేపుర గ్రామం లో ఏ తెగ నివసించేది ?
2. దాని అధిపతి ఎవరు ?
3. వేపుర గ్రామం ఉన్న జనపదానికి ఎవరు నాయకత్వం వహిస్తున్నారు ?
4. గహపతి సమ్హ చెరువును ఎందుకు తవ్వించి ఉంటాడు?
5. ఏ సంవత్సరం లో పులుమావి ఈ శాసనాన్ని వేయించాడు ?

**26. కింది పేరాను పరిశీలించి ప్రశ్నలకు జవాబివ్వండి** **5x2=10 మార్కులు**

హాజీపల్లి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక చిన్న గ్రామం.సర్పంచ్ జంగమ్మ గ్రామం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అందులో సిమెంట్ రోడ్లు వేయించటం, అంతర్భాభాగ మురికి కాలువల నిర్మాణం చేయించటం జరిగింది.ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్మాణం అయ్యేటట్లు చూసారు.పాటశాలలో, అంగన్వాడీలలో, గ్రామ పంచాయితీలో కూడా మరుగుదొడ్ల నిర్మాణం గావించారు.గ్రామం లో మంచినీటి కోసం నీటిని నిల్వ ఉంచే టాంకుల నిర్మాణం చేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అన్నీ అర్హతలు ఉన్న వారికి వచ్చేలా చూశారు. ఫలితంగా 2008 లో హాజీపల్లి గ్రామ పంచాయతికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే "శుభ్రం" అవార్డుకు ఎన్నిక అయింది.అనంతరం డిసెంబర్ 2008 లో భారత ప్రభుత్వం నిర్మల గ్రామ పురస్కారం ఈ గ్రామ పంచాయతికి రాష్ట్రపతి చేతుల మీదుగా బహూకరించటం జరిగింది.

1) హాజీపల్లి లో ఏ సౌకర్యాలు ఉన్నాయి?

2) హాజీపల్లి రోడ్లు, మురికి కాలువల నిర్మాణం ప్రత్యేకత ఏమిటి ?

3) మీ గ్రామంలో ఉన్న పాటశాలలో మరుగుదొడ్లు,మురికి కాలువల నిర్మాణం, మంచినీటి సరఫరా ఎలా ఉంది ?

4) హాజీపల్లి ఎక్కడ ఉంది ?

5) శుభ్రం అవార్డును ఎప్పుడు తీసుకుంది?

**IV. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం** **10 మార్కులు**

**ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు వ్రాయండి** **1x10=10 మార్కులు**

27. కాలని శుభ్రం చేయటానికి పురపాలక సంఘం కార్మికులు ఏమేమి చేస్తారు ? మీ ఇంటి ముందు చెత్త ఉంటే నువ్వు ఏమి చేస్తావు?

(లేదా)

ఓటర్ల జాబితా లో కొత్త గా నమోదు చేయటం తీసివేయటం ఎందుకు అవసరం ?

10 మార్కులు

**V.పటనైపుణ్యాలు 15 మార్కులు**

28. క్రింది భారతదేశ పటం లో 5 మహా జనపదాల పేర్లను వ్రాయండి.





**29. ఇచ్చిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి**

**5x1=5 మార్కులు**

1.పాటలీపుత్ర
2.వైశాలి
3.కళింగ
4.ఉజ్జయిని
5. తక్షశిల

**VI. ప్రశంస, సున్నితత్వం 10 మార్కులు**

**30.ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి 1x10=10 మార్కులు**

అశోకుడు విశిష్ట పాలకుడు అని ఎందుకు అనుకుంటున్నావు ?
(లేదా)
అంకిత భావం తో పని చేసే సర్పంచులు ఎదుర్కొనే సవాళ్ళను వివరించండి ?

# Thank you





Kommalur
Harimadhusudhana Rao

K. Suresh, S.A., S.S.,
Z.P. (Boys) High School,
SRIKALAHASTI

# FOR MORE SOCIAL STUDIES

## PPTs, Videos, Previous Question Papers, Model papers, Lesson Plans, Teaching Notes, Materials, Maps......etc., in Telugu and English Mediums of APSCERT syllabus.

## Visit

http://sureshsrikalahasti.weebly.com/
gurudeva.com - new
http://mana social.weebly.com
https://www.youtube.com/user/1973shekar
https://www.youtube.com/user/kunaatisuresh



**K. SURESH**